



Truth of News
PRGI Reg No: APTEL/26/A4782
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 351 | శనివారం 11 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## సుప్రీం కోర్టులో కలకలం

**- ధర్మాసనంపైకి పేపర్లు విసిరిన పిటిషనర్**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

సుప్రీంకోర్టులో కలకలం చెలరేగింది. ఒక కేసు విచారణ సందర్భంగా పిటి షనర్, న్యాయవాది దురుసుగా ప్రవర్తించ డంతో పాటు, కేసుకు సంబం ధించిన పేపర్లను ధర్మాసనం వైపు విసిరేయ డంతో అంతా షాక్ కు గురయ్యారు. దీంతో కోర్టులో కాసేపు ఉద్రిక్త వాతావరణం

- మిగతా 2లో..



## 'అయోధ్య' కుంభకోణంపై 13 నుంచి సుప్రీం విచారణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

అయోధ్య రామ మందిరం విరాళాల కుంభకోణంపై దాఖలైన పిటిషన్లను ఈ నెల 13 నుంచి సుప్రీంకోర్టు విచారించనుంది. ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ముగ్గురు న్యాయమూర్తులతో

- మిగతా 2లో..



## టెంట్ ఏర్పాటుకు అనుమతివ్వండి

**- వీడియోను తొలగించిన కేంద్రం**
**- పోలీసుల కాళ్లు పట్టుకున్న అభిజీత్ దీప్కే**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు సంబంధించిన వీడియోను కేంద్ర ప్రభుత్వం తొలగించింది. జంతర్ మంతర్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకునేందుకు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# వణుకుతున్న ఉత్తరాది

**- ముంచెత్తిన వర్షాలు.. విరిగిపడుతున్న కొండ చరియలు**
**- డబుల్ ఇంజిన్ సర్కార్లు వచ్చినా వీడని వరద కష్టాలు**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నదులు, వాగులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడడం తో పలువురు మృతి చెందారు. దేశ రాజధాని ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 160 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సూరత్‌లో రహదారులు జలమయమవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉత్తరాఖండ్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలకనంద,



మందాకిని నదులు ఉప్పొంగుతుండడంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. రుద్రప్రయాగ్ జిల్లాలోని పాఠశాలలను

- మిగతా 2లో..

# బెంగళూరులో ఆపరేషన్ ఫుట్‌పాత్

**- ఇప్పటివరకు 9,878 ఆక్రమణల తొలగింపు**
**- సీఎం డీకే శివకుమార్ నగర పర్యటన!**

బెంగళూరు- సూర్య వాస్తవం

రాజధాని బెంగళూరులో 'ఆపరేషన్ ఫుట్‌పాత్' కొనసాగుతోందని, జూలై 1 నుంచి ప్రపంచవ్యాప్తంగా 435 కిలోమీటర్ల ఫుట్‌పాత్‌లపై మొత్తం 9,878 ఆక్రమణలను తొలగించినట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారం తెలిపారు. సెంట్రల్, ఈస్ట్, వెస్ట్, నార్త్ మరియు సౌత్ అనే ఐదు మున్సిపల్ కార్పొరేషన్లలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి శివకుమార్



శుక్రవారం నగరంలో త్వరితగతిన పర్యటించి, నగరంలోని పలుచోట్ల కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట గ్రేటర్ బెంగళూరు

- మిగతా 2లో..

# రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

**- గ్రామాల్లో 10 భారీ మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ల ఏర్పాటు**
**- నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లు**
**- 2,943 తాగునీటి పథకాలకు అనుమతులు మంజూరు**
**- పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణ**
**- కేబినెట్ భేటీలో 30కి పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం**

అమరావతి- సూర్య వాస్తవం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దాదాపు 30కి పైగా కీలక అజెండా అంశాలకు ఆమోదం లభించింది. వాటిలో ముఖ్యంగా.. మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాల్లో రూ.9,355



కోట్లతో 10 భారీ మల్టీ విలేజ్ తాగునీటి పథకాల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లతో 2,943 తాగునీటి పథకాలకు అనుమతులు మంజూరు చేశారు. పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణతో పాటు, కుప్పంలో ఫీడర్ ఛానెల్స్, బీరగానిపల్లె రిజర్వాయర్ పనులకు కేబినెట్ ఆమోదం లభించింది. భూసమీకరణ నిర్ణయాలు.. అమరావతిలో రెండో విడత కింద భూమిలిచ్చే 7 గ్రామాల రైతులకు రూ.లక్షన్నర వరకు సాగు రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2026 జనవరి 6 కంటే ముందు తీసుకున్న రుణాలకు మాత్రమే ఈ మాఫీ వర్తిస్తుంది. భూములిచ్చిన, ఇవ్వబోయే రైతులకు ఏటా మెట్ట భూములకు రూ.3 వేలు, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున కౌలు పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. దీనితో మొత్తం కౌలు మెట్ట రైతులకు రూ.40 వేలకు, జరీబు రైతులకు రూ.60 వేలకు చేరనుంది. రెండో విడత భూసమీకరణ పరిధిలోని 307 ఎకరాల ఇనాం భూములకు గానూ

- మిగతా 2లో..



## గృహోపకరణాల యూనిట్ ఏర్పాటు చేయండి

**- కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్**

అమరావతి- సూర్య వాస్తవం

రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ దక్షిణకొరియా పర్యటన ఆరోరోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా గృహోపకరణాలు, నీరు, గాలి శుద్ధి పరికరాల సంస్థ కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలోని గృహోపకరణాల క్లస్టర్‌లో అంబర్, ఈప్యాక్ డ్యూరబుల్, డైకిన్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ మొదలైనవి సంస్థలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. దేశంలో 40శాతం ఏసీలు, 35శాతం టీవీలు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయన్నారు. ఇందుకు అవసరమైన స్కిల్డ్ వర్క్ ఫోర్స్

- మిగతా 2లో..



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం విజయ్..

**- 32 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు**
**- కరూర్ తొక్కిసలాట బాధితులకు నియామక పత్రాలు అందించిన ముఖ్యమంత్రి**
**- బాధితుల కష్టాలు చూసి భావోద్వేగానికి గురైన ముఖ్యమంత్రి**
**- బాధితుల స్మారకార్థం మెమోరియల్ నిర్మిస్తామని ప్రకటన**
**- కొనసాగుతున్న సీబీఐ విచారణ, ప్రతిపక్షాల విమర్శలు**

చెన్నై- సూర్య వాస్తవం

గతేడాది టీవీకే ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పరామర్శించారు. ఈ దుర్ఘటన జరిగి దాదాపు ఏడాది పూర్తవుతోంది. ఈ తరుణంలో, శుక్రవారం ఆయన కరూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో..

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- గడిచిన తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలో రూ.9 వేల కోట్ల రైతు భరోసా పంపిణీ పూర్తి.. : సీఎం రేవంత్ రెడ్డి.**
**- రైతన్నల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వాదం!**
**- వ్యవసాయాన్ని పండుగ చేయడమే మా లక్ష్యం.**
**- ఖమ్మం రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం**
**- గడిచిన 9 రోజుల్లో 73 లక్షల మంది ఖాతాల్లో రూ.9వేల కోట్ల జమ.**
**- ఉచిత విద్యుత్, పంట నష్టపరిహారం వంటి పథకాల కోసం ప్రతి నెలా సగటున రూ.5,500 కోట్ల వరకు ఖర్చు సీఎం**



ఖమ్మం - సూర్య వాస్తవం

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై కీలక ప్రకటనలు చేశారు. గడిచిన తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను విజయవంతంగా జమ చేశామని తెలిపారు. సభా వేదికగా రైతు భరోసా చివరి విడత కింద 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,009.15 కోట్లను విడుదల చేసిన సీఎం, రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాల జారీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రైతాంగాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, రైతులకు వ్యవసాయాన్ని పండుగగా మార్చాలనే సంకల్పంతో గత 30 నెలల్లో వ్యవసాయ రంగంపై రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.36,135 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, పంట నష్టపరిహారం వంటి పథకాల కోసం ప్రతి నెలా సగటున రూ.5,500 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే సమయానికి రూ.8.11 లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి

- మిగతా 2లో..

# వణుకుతున్న ఉత్తరాది

(మొదటిపేజీ తరువాయి)

మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపజేశాయి. 75 రోడ్లు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయని.. 29 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది.అలాగే ఉ త్తరకాశి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో గంగోత్రి హైవే మూసుకుపోయి.. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చార్‌ధామ్ యాత్ర కు కొన్ని గంటలపాటు అంతరాయం కలిగింది.

**ఉత్తర్‌ప్రదేశ్‌కు రెడ్ అలర్ట్**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముందు జాగ్రత్త చర్యగా గాజియాబాద్, మేరఠ్, హాపూర్, బులంద్‌షహర్, బాఘ్‌పత్, ముజఫర్‌నగర్, మొరాదాబాద్ జిల్లాల్లోని పాఠశాలలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. అయితే డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే ..మీ కష్టాలు తీరుతాయన్న హామీలు నీటి మూటల్లానే మారిపోతున్నాయి.

# సుప్రీం కోర్టులో కలకలం

(మొదటిపేజీ తరువాయి)

నెలకొంది. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని బయటకు తీసుకొనివెళ్లారు. జస్టిస్ కె.వి. విశ్వనాథన్, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం ముందు ఈ ఘటన జరిగింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం విచారిస్తోంది. పిటిషనర్, న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ లక్నోకు చెందిన ఒక సీనియర్ పోలీసు అధికారిపై చర్య తీసుకోవాలని న్యాయమూర్తులను ఆదేశిస్తున్నట్లు మాట్లాడారు. దీనికి జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ 'మీరు మాకు ఆదేశాలు ఇస్తున్నారా'? అని ప్రశ్నించారు. దీనికి ఆ వ్యక్తి మరింతగా రెచ్చిపోయి తాను సార్వభౌమాధికారిని అని అర్థం వచ్చేటట్టు మాట్లాడాను. 'నా వైపు చెపాల్సింది ఇంతే. అన్నీ రికార్డుల్లో ఉన్నాయి' అని అంటూ తన చేతిలో పేపర్లను ధర్మాసనం వైపు విసిరివేశారు. భద్రతా సిబ్బంది వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది అక్టోబర్‌లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనంపై ఒక న్యాయవాది 'షూ' విసిరిన ఘటన దేశవ్యాప్తంగా సంచలన సృష్టించింది. 2009లో అప్పటి జస్టిస్ అరిజిత్ పసాయత్‌పై ఒక ధిక్కార కేసు విచారణ సందర్భంగా ఒక మహిళ చెప్పును విసిరారు. న్యాయమూర్తికి ఆ చెప్పు తగలలేదు. ఇక, 1968 మార్చిలో సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనంపైకే ఒక వ్యక్తి ఏకంగా కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో జస్టిస్ ఎఎన్ గ్రోవర్‌కు తల వెనుక భాగంలో దెబ్బ తగలడంతో కిందపడిపోయారు.

# 'అయోధ్య' కుంభకోణంపై 13 నుంచి సుప్రీం విచారణ

(మొదటిపేజీ తరువాయి)

కూడిన ధర్మాసనానికి జాబితా చేశారు. ఈ విరాళాల కుంభకోణానికి సంబంధించి వేర్వరు పిటిషన్లు సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ ముందు దాఖలైన సంగతి తెలిసిందే. అయితే వీటిని అత్యవసర విచారణకు స్వీకరించడానికి వెకేషన్ బెంచ్ నిరాకరించింది. వేసవి సెలవులు తరువాత ఈ నెల 13 సోమవారం నుంచి ప్రారంభం అవుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం వీటిని విచారించనుంది. విరాళాల కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని, ఎలక్ట్రానిక్ సాక్ష్యాల పరిరక్షణ కోరుతూ వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటితో పాటు శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కు వచ్చిన విదేశీ విరాళాలతో సహా పూర్తి ఆర్థిక వివరాలను బహిరంగ పర్చాలని కోరుతూ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) ఎంపి సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా సోమవారం విచారణకు జాబితా చేశారు. ట్రస్ట్ ప్రారంభమైనప్పటి నుండి దానికి అందిన నగదు, బ్యాంకు బదిలీలు, డిజిటల్ చెల్లింపులు, విదేశీ విరాళాలు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువుల యొక్క పూర్తి వివరాలను, వాటి అకౌంటింగ్, సంరక్షణ, వినియోగ వివరాలతో సహా సమర్పించాలని ట్రస్ట్‌ను ఆదేశించాలని ఎంపి సింగ్ తన పిటిషన్‌లో కోరారు. అలాగే, సుప్రీం కోర్టు న్యాయవాది ఎన్.కె. గోస్వామి తాను దాఖలు చేసిన పిటిషన్ సిసిటివి ఫుటేజ్ వంటి ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను పరిరక్షించాలని కోరింది. న్యాయవాదులు అజయ్ కుమార్ రాయ్, దినేష్ కుమార్ యాదవ్‌లు సంయుక్తంగా దాఖలు చేసిన మరొక పిటిషన్‌లో ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించే విధంగా ఆదేశించాలని లేదా వివిధ విభాగాలతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించాలని సుప్రీంకోర్టును కోరారు. అయోధ్యలో రామ మందిరానికి భక్తులు సమర్పించిన విరాళాలు, వస్తువులు మాయం కావడం దేశవ్యాప్తంగా సంచలన సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ?

# టెంట్ ఏర్పాటుకు అనుమతివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

అనుమతించాలని అభిజీత్ దీప్కే పోలీసులను కోరుతున్న వీడియోను తొలగించారు. టెంట్ ఏర్పాటుకు అనుమతించాలన్న సీజేపీ అభ్యర్థనను పోలీసులు అంగీకరించలేదు. దీంతో దీప్కే కాళ్లు పట్టుకుని జంతర్ మంతర్ వద్ద ఉన్న పోలీసులను అనుమతి ఇవ్వాలని వేడుకున్న వీడియోను తొలగించారు. స్థానిక ఆంక్షల కారణంగా వీడియోను తొలగిస్తున్నట్టు ఈ ఘటనపై వివరణ ఇచ్చింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ క్రాకోచ్ పార్టీ చేపట్టిన ఆందోళన శుక్రవారం నాటికి 21 రోజులు పూర్తి చేసుకుంది. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష 13 రోజులకు చేరుకుంది.

# రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

దేవదాయశాఖకు రూ.159 కోట్ల పరిహారం చెల్లించేందుకు ఆమోదం తెలిపారు. సీఆర్డీఏ ఆమోదించిన సంస్థలకు, ఎన్ఎఫ్‌డీబీ భారీ అక్వేరియం-కార్యాలయానికి, అలాగే ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ సంస్థలకు భూకేటాయింపులు జరపనున్నారు. నెల్లూరులో ఐటిసి హోటల్, కడపలో మాధవి హోటల్, విజయవాడలో సరోవర్ పోర్టికో హోటల్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలను ఆమోదించారు. కడపలో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్మెంట్ పార్కు ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్త పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్రంలో భారీ కాన్సర్ట్ (సంగీత/సాంస్కృతిక ప్రదర్శనలు)ల నిర్వహణకు ప్రత్యేక విధానాన్ని ప్రతిపాదించారు. పర్యాటక ప్రచారానికి రూ.50 కోట్లు కేటాయించారు. ఎస్ఐపీబీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో 63 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో 'అంబేద్కర్ గురుకుల సీవోఈ ' ల ఏర్పాటుకు ఆమోదం లభించింది. విద్యార్థులకు ఐఐటీ జేఈఈ, నీట్ పరీక్షల కొరకు రెసిడెన్షియల్ కోచింగ్ ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఓకే చెప్పింది. విశాఖపట్నంలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఆమోదం లభించింది.

# బెంగళూరులో ఆపరేషన్ ఫుట్‌పాత్

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం జయనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ, వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పౌరుల సౌకర్యం, భద్రత కల్పించడమే ఈ ఆపరేషన్ లక్ష్యమని ఆయన అన్నారు. "జూలై 1 నుంచి ఇప్పటివరకు 435 కిలోమీటర్ల ఫుట్‌పాత్‌ల నుంచి మొత్తం 9,878 ఆక్రమణలను తొలగించాం. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం కొనసాగుతుంది," అని ముఖ్యమంత్రి అన్నారు.

మొత్తం 1,340 దుకాణాలను, సుమారు 1,800 తోపుడు బండ్లను తొలగించడానికి వారికి అనుమతి ఇచ్చారు. దుకాణాల ముందు ఏర్పాటు చేసిన సుమారు 2,267 సీట్లను తొలగించారు. అదనంగా, 2,300 మెట్లు మరియు ర్యాంపులు, 2,662 స్తంభాలు మరియు సైన్‌బోర్డులు, 2,247 షెడ్లను తొలగించారు. ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు కూడా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. పాదచారుల భద్రత కోసం, బృహత్ బెంగళూరు అథారిటీ 'సేఫ్ ఫుట్‌పాత్' ప్రచారాన్ని ప్రారంభించింది. బృహత్ బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కృష్ణ బైరే గౌడ గారి నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ వేగవంతంగా అమలు చేయబడుతోంది. ఇప్పటికే నగరవ్యాప్తంగా 430 కిలోమీటర్లకు పైగా ఫుట్‌పాత్‌లను ఆక్రమణల నుండి తొలగించి, పాదచారుల సులభ రాకపోకలకు వీలు కల్పించారు. ఈ ఆపరేషన్ ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగుతుంది. అదే సమయంలో, వీధి వ్యాపారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నమోదిత వ్యాపారుల కోసం ప్రత్యేక జోన్‌లను గుర్తించి, తోపుడు బండ్లను పంపిణీ చేస్తాం. దీనివల్ల వారి జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలగదని, పాదచారుల హక్కులు కూడా పరిరక్షించబడతాయని ముఖ్యమంత్రి తెలిపారు.

**'సురక్షిత ఫుట్‌పాత్' ప్రచారం:** బెంగళూరులో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపును ప్రారంభించిన జీబీఏ గత మూడేళ్లలో, బెంగళూరులో ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో రోడ్లు దాటుతుండగా 900 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సురక్షితంగా నడవాలన్న ప్రజల నిరంతర డిమాండ్ల నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ కఠినమైన చర్య తీసుకుంది. రాబోయే రోజుల్లో ఈ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు ఫుట్‌పాత్‌లపై పడి ఉన్న పాత వాహనాలను కూడా తొలగించనున్నారు. ఇప్పటి వరకు, రోడ్డును ఆక్రమించిన వేలాది దుకాణాల కేసులతో సహా, మొత్తం 9,878 రకాల ఆక్రమణలను తొలగించడం జరిగింది. ఆక్రమణల తొలగింపు మాత్రమే కాకుండా, దెబ్బతిన్న ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు కూడా పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని, వాటిని ప్రజల వినియోగానికి అనువుగా మార్చేందుకు సిద్ధం చేస్తున్నామని ఆయన అన్నారు. హెచ్ఏఎల్ ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్, హెచ్ఎస్ఆర్ లేఅవుట్, జయనగర్ 4వ బ్లాక్ మరియు అశోక పిల్లర్ ప్రాంతాలలో కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు వృ మరమ్మతు పనులను ముఖ్యమంత్రి తనిఖీ చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వంటి పథకాలను కొనసాగించడంతో పాటు రైతు భరోసాను ఎకరాకు రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు.

ఇప్పటివరకు రూ.80 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు, రూ.60 వేల కోట్ల బ్యాంకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ, ఏడాదిలో 67,717 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల కోసం రూ.3,504 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించిన సీఎం, రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**2029లోనే అసెంబ్లీ ఎన్నికలు.. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి.**

రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో తదుపరి అసెంబ్లీ ఎన్నికలు 2029 మే లేదా జూన్‌లోనే జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 117కుపైగా స్థానాలు గెలిచి వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని సాక్షిగా చెబుతున్నానని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేసిన సీఎం, గత పదేళ్లలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకునేలా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పార్లమెంట్, ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో మంత్రులందరూ రోజుకు 18 గంటలపాటు పనిచేస్తున్నారని, రైతులు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**రైతు సంక్షేమం, సమగ్ర అభివృద్ధితో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**

రైతు సంక్షేమం, మహిళా సాధికారత, వ్యవసాయాభివృద్ధి, పారదర్శక పాలనతో తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని భట్టి విక్రమార్క తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయాభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, గత రెండున్నరేళ్లలో వ్యవసాయ రంగానికి రూ.1,67,877 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతుబంధు నిధుల విడుదలలో జాప్యం జరిగేదని, ప్రస్తుతం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని చెప్పారు.

రైతు భరోసాతో పాటు రైతు రుణమాఫీ, పంటల కొనుగోలు, పంట నష్టపరిహారం, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం ఉపాధి అవకాశాలు, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ రైతులకు సాగునీటిని అందిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రజాధనాన్ని పరిరక్షిస్తూ, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధితో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**రెండేళ్లలో భూదార్ కార్డు భూభారతితో భూ రికార్డుల ప్రక్షాళన: మంత్రి పొంగులేటి:**

రాష్ట్రంలో భూ రికార్డులను పారదర్శకంగా మార్చేందుకు చేపట్టిన భూభారతి కార్యక్రమం వేగంగా అమలవుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.రైతు ఆశీర్వాద సభలో మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పైలట్ ప్రాజెక్ట్‌గా మధిర నియోజకవర్గంలోని ముల్లుమాడ్ రెవెన్యూ గ్రామంలో భూ సర్వే పూర్తి చేసి, 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన 'భూదార్' కార్డులు సిద్ధం చేశామని వెల్లడించారు. సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలు, భూదార్ కార్డులు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతి భూమిని శాస్త్రీయంగా సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన భూదార్ కార్డును అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రైతులకు స్పష్టమైన భూ హక్కులను కల్పించడమే భూభారతి కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, భూ సంస్కరణలు, ఆధునిక భూ రికార్డుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా భూ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురానున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రైతు ఆశీర్వాద సభలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం విజయ్..

(మొదటిపేజీ తరువాయి)

బాధితుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను ఆయన స్వయంగా అందజేశారు. కరూర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, బాధిత కుటుంబాల్లోని అర్హులైన 32 మందికి వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను కేటాయించారు. ఇందులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు ఎస్పీ కార్యాలయంలోని వివిధ విభాగాల్లో నియామకాలు జరిగాయి. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో ముఖ్యమంత్రి విజయ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, తమ గోడు విని ఆయన కంటతడి పెట్టుకున్నారని బాధితురాలు ధనలక్ష్మి పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో భర్తను కోల్పోయిన నివేదిక అనే మహిళకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం లభించగా, ఈ నియామకం తమ కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 10 లక్షల పరిహారం అందజేయగా, టీవీకే పార్టీ తరఫున ఒక్కో కుటుంబానికి రూ. 20 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట ఘటన తన జీవితంలో ఒక మాయని గాయమని, అత్యంత బాధాకరమైన అనుభవమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ర్యాలీలో పోలీసుల భద్రతా ఏర్పాట్లను విశ్వసించానని, అయితే జన నియంత్రణలో వైఫల్యాలు ఎందుకు చోటుచేసుకున్నాయన్న అంశంపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మృతుల జ్ఞాపకార్థం పార్టీ తరఫున ఒక స్మారక చిహ్నన్ని నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# గృహోపకరణాల యూనిట్ ఏర్పాటు చేయండి



(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులో ఉందని వివరించారు. ఇక్కడి నుంచి ఆగ్నేయ, మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడం సులభమన్నారు. దక్షిణ భారతదేశంలో ఏసీల వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి భారతదేశం ఒక విశ్వసనీయ తయారీ భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈ అనుకూలతల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో లేదా తిరుపతిలో.. గృహోపకరణాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌వోడీ చెప్పారు. దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్, పాసివ్ కాంపొనెంట్స్ తయారీ సంస్థ మోటివ్ లింక్ సీఈవో కిమ్ కి-హాన్ , ఇంటర్నేషనల్ సేల్స్ అండ్ రీసెర్చ్ జనరల్ మేనేజర్ బైద్య శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

## సంపాదకీయం

# జలవివాదాలకు చెక్...

దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాలకు కేంద్ర ప్రభుత్వం పరిష్కార మార్గం చూపుతోంది. యమునా, నర్మదా, సోన్, కృష్ణా జలాల పంపిణీపై రాష్ట్రాల మధ్య అలాగే, కావేరి వివాదంపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కావడంతో పాటు రైతులకు నీటి భద్రత, ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. కేంద్ర ప్రభుత్వం చొరవతో 'నీటి యుద్ధాలు' ఆగి, సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కాబోతున్నాయి. అపారమైన జల వనరులున్నా.. కేవలం వివాదాల వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులకు ఈ ఒప్పందాలు కొత్త ఊపిరి పోస్తున్నాయి. దేశ అభివృద్ధిని కుంటుపరుస్తున్న కీలక అంశాల్లో అంతర్రాష్ట్ర జల వివాదాలు ఒకటి. దశాబ్దాల పాటు సాగిన న్యాయ పోరాటాల వల్ల రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రధాని మోదీ సూచనల మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రంగంలోకి దిగి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపడంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది.యమునా జలాల ఒప్పందం : దాదాపు 30 ఏళ్ల నాటి హరియాణా-రాజస్థాన్ యమునా జల వివాదం పరిష్కారమైంది. ఈ ఒప్పందంతో రాజస్థాన్‌లోని షెకావతి, హరియాణా సరిహద్దు ప్రాంతాలకు అదనపు నీటి లబ్ధి చేకూరుతుంది.నర్మదా ప్రాజెక్టుల పరిష్కారం : గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య సర్దార్ సరోవర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పునరావాసం, ఆర్థిక అంశాలపై 'వన్-టైమ్ సెటిల్‌మెంట్' పూర్తయింది.కిషౌ బహుళార్థసాధక ప్రాజెక్టు హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హరియాణా రాష్ట్రాల మధ్య కీలక భేటీ జరగనుంది. టోన్స్ నదిపై కిషౌ ఆనకట్ట నిర్మాణంతో లక్షలాది మందికి తాగునీరు, విద్యుత్ అందుబాటులోకి రానున్నాయి. బీహార్, జార్ఖండ్ మధ్య సోన్ నది జలాల పంపిణీకి అంగీకారం కుదిరింది. ఒప్పందం ప్రకారం.. నీటిలో జార్ఖండ్‌కు 2 ఓంఈ, బీహార్‌కు 5.75 ఓంఈ నీరు లభిస్తుంది. దీనివల్ల ఇంద్రపురి జలాశయ ప్రాజెక్టు మార్గం సుగమమైంది.కృష్ణా జలాలు: కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీపై కూడా సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ మధ్యనే కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం ఒక వేదికపైకి తీసుకొచ్చింది.తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా రగులుతున్న 'కావేరి జల వివాదం' ఇప్పటికీ అత్యంత సున్నితంగా ఉంది. అయితే, ఈ అంశాన్ని కూడా చర్చల ద్వారా పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, శాస్త్రీయమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారం.. ఈ పరిష్కారాల వల్ల ప్రత్యక్షంగా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, రాష్ట్రాలకు విద్యుత్ అందుతాయి. రాష్ట్రాల మధ్య జలవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటిదాకా ఒకటిగా ఉన్న గోదావరి-కావేరీ అనుసంధాన ప్రాజెక్టును రెండు భాగాలుగా చేపట్టాలని కేంద్రం ప్రతిపాదించింది. అందులో ఒక భాగం సమ్మక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్ దాకా కాగా.. రెండోది పోలవరం నుంచి చేపట్టేది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు కీలక అడుగులు పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. 88 టీఎంసీలతో తెలంగాణ చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏపీ అంగీకారం తెలపాలి. దానికి బదులుగా 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలియజేయాలని కేంద్రం షరతు పెట్టింది. ఇందుకు రెండు రాష్ట్రాలూ సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఇవి కార్యరూపం దాల్చితే తెలుగు రాష్ట్రాలకు జల వివాదాల విషయంలో శాశ్వతంగా మేలు జరుగుతుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. ప్రస్తుతం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉంది. 90 టీఎంసీలతో డీపీఆర్ సమర్పించగా.. నీటి కేటాయింపులపై సీడబ్ల్యూసీ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ 90 టీఎంసీల్లో 45 టీఎంసీలు పోలవరం నుంచి వచ్చే వాటా కాగా.. మరో 45 టీఎంసీలు తెలంగాణలో మైనర్ ఇరిగేషన్‌లో చేసిన పొదుపు ఖాతాలోనివి. ఈ పథకానికి అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలంగా విజ్ఞప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఇటీవలే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. జలవివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తితోనే పాలమూరు-రంగారెడ్డికి ఆమోదం తెలుపాలని ఏపీ సీఎం చంద్రబాబును సీఆర్ పాటిల్ ప్రత్యేకంగా కోరారు. పాలమూరుకు ఆమోదం తెలుపడానికి చంద్రబాబు అంగీకారం వ్యక్తం చేశారని.. అదే సమయంలో పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలిపేలా చూడాలని ఆయన కోరారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు అనుమతి లభిస్తే కృష్ణా డెల్టాకు తరలించే 80 టీఎంసీలకు బదులుగా సాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలు 80 టీఎంసీలు వాడుకోవాలని బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఉంది.ఆ తీర్పు మేరకు దక్కే 45 టీఎంసీలతో పాటు గోదావరి-కావేరి అనుసంధానంలో తెలంగాణకు వాటాగా ఇవ్వదలుచుకున్న 43 టీఎంసీలు కలుపుకొని 88 టీఎంసీలతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఏపీ ఆమోదం తెలపాలి. అలాగే, సమ్మక్కసాగర్‌లో తెలంగాణ తన వాటా 47 టీఎంసీలు వదులుకోవాలి. గోదావరి-కావేరీ అనుసంధానంలో ఏపీ వాటాగా లభించే 45 టీఎంసీలు, కర్ణాటక వాటా 16 టీఎంసీలు(దీనికి బదులుగా బెడ్తి- హీరేవడ్డెటి లింక్ కింద 16టీఎంసీలు కర్ణాటకకు ఇవ్వడం), గోదావరిలో ఏ రాష్ట్రమూ వినియోగించుకొని వాటా కింద 15 టీఎంసీలు, జీసీ లింక్‌లో తమిళనాడు వాటా 44 టీఎంసీలు కలుపుకొని 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టడానికి తెలంగాణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. నీటి లభ్యత ఉన్నచోటి నుంచి జలాలు తీసుకెళ్లి కరువు పీడిత ప్రాంతాలకు నీటిని అందించాలనే లక్ష్యంతో 1980లో నేషనల్ పర్ స్పెక్టివ్ ప్లాన్‌లో భాగంగా హిమాయలన్ కాంపోనెంట్ నుంచి పెనిన్సులర్ కాంపోనెంట్‌కు నీటిని తరలించే ప్రతిపాదన వచ్చింది. ఇదే క్రమంలో మహానది(ఒడిశా)-గోదావరి అనుసంధానం కూడా తెరమీదికి తెచ్చారు. ఈ పథకంలో కాటన్ బ్యారేజీ(ధవళేశ్వరం) ఎగువన 230 టీఎంసీలు తెచ్చి వేయాలనేది ప్రతిపాదన. ఇదే క్రమంలో గోదావరిలో 500 టీఎంసీల మిగులు జలాలకు సంబంధించి.. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్‌తో పాటు మరో నాలుగు అనుసంధాన ప్రతిపాదనలు తెరమీదికి వచ్చాయి. 2014లో రాష్ట్ర అవతవరణ అనంతరం తెలుగు రాష్ట్రాలు గోదావరిలో ఒక్క చుక్కకూడా మిగులు జలాలు లేవని వాదించడంతో ఈ ప్రతిపాదనలన్నీ పక్కనపెట్టారు. ఆ తర్వాత గోదావరిలో ఛత్తీస్‌గఢ్ మరో 50 ఏళ్లయినా వాడుకోని వాటా(148 టీఎంసీల)తో గోదావరి-కావేరీ అనుసంధానం తొలిదశను ప్రతిపాదించారు. దీనికి ఏపీ తప్ప అన్ని రాష్ట్రాలూ సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఇచ్చంపల్లికి బదులుగా పోలవరం నుంచే గోదావరి-కావేరీ అనుసంధానం చేపట్టాలని ఏపీ బలంగా పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.. తాజాగా పోలవరం-బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ప్రాజెక్టును ఏపీ తెరమీదికి తెచ్చింది. దీనికి కొనసాగింపుగానే గోదావరి-కావేరీ అనుసంధానాన్ని రెండు భాగాలుగా ప్రతిపాదించారు. ఒకటి.. సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) నుంచి సాగర్ దాకా 43 టీఎంసీల తరలింపు. ఈ 43 టీఎంసీలూ సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి పాలమూరు-రంగారెడ్డిలో వాడుకునే వెసులుబాటు ఇవ్వనున్నారు. రెండోది పోలవరం నుంచి చేపట్టే గోదావరి-కావేరి అనుసంధానం. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరుజిల్లాలోని బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మించి, అక్కడి నుంచి టన్నెల్స్ తవ్వడం ద్వారా నీటిని తీసుకెళ్లి.. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌లో వేయనున్నారు. ఆ తర్వాత నీటిని సోమశిలకు తరలించి, అక్కడి నుంచి కావేరి గ్రాండ్ ఆనికట్‌కు తమిళనాడు వాటా కింద 44 టీఎంసీలు ఇవ్వనున్నారు.పోలవరం నుంచి వరద జలాల ఆధారంగా గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టాలని గత కొంతకాలంగా ఏపీ పట్టుబడుతున్న విషయం విదితమే. తాజా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు పోలవరం నుంచి గోదావరి-కావేరీ అనుసంధానంలో తరలించే ప్రాజెక్టులను నికర జలాలతోనే చేపట్టనున్నారు. అదే జరిగితే రెండు ప్రాజెక్టుల డీపీఆర్‌లకు ఆమోదం లభించడమే కాకుండా కేంద్ర నిధులు కూడా విడుదల కానున్నాయి.

# వైసీపీ, టీడీపీ మధ్య సవాళ్లు



**కర్నూలు - సూర్య వాస్తవం**

ఉమ్మడి కర్నూలు జిల్లా లోని ఆళ్లగడ్డ నియోజక వర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మధ్య ఆరోపణలు, సవాళ్లతో రాజకీయ చర్చలు మరింత ముదిరాయి. ఇద్దరు నాయకులు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అహోబిలం ఆలయానికి సంబంధించిన వ్యవహారాల్లో అవినీతి చోటుచేసుకుందని బ్రిజేంద్రరెడ్డి ఆరోపించారు. భక్తులు సమర్పించే తలనీలాలు, కానుకలు వంటి అంశాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, వాటికి అధికార వర్గాల మద్దతు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెలా అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని కూడా ఆయన విమర్శించారు.ఈ ఆరోపణలపై స్పందించిన అఖిలప్రియ వాటిని పూర్తిగా ఖండించారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎప్పటి నుంచో దేవాలయాలు, మఠాలకు విరాళాలు అందిస్తోందని, ఆధ్యాత్మిక సంస్థలను దోచుకునే సంస్కృతి తమకు లేదని చెప్పారు. గతంలో అధికారంలో ఉన్నవారే ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఎదురుదాడి చేశారు.అంతేకాకుండా, తనపై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని బ్రిజేంద్రరెడ్డికి సవాల్ విసిరారు. అవి నిజమని తేలితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో ఆరోపణలను నిరూపించలేకపోతే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రత్యర్థి నేతను డిమాండ్ చేశారు.ఈ సవాల్‌కు ప్రతిస్పందించిన బ్రిజేంద్రరెడ్డి కూడా తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, సరైన సమయంలో వాటిని ప్రజల ముందుకు తీసుకొస్తానని తెలిపారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రమైంది. ఈ వివాదానికి అహోబిలాన్ని వేదికగా ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అఖిలప్రియ ఆళ్లగడ్డ నుంచి అహోబిలానికి చేరుకుని అక్కడే ఉంటానని ప్రకటించారు. మరోవైపు బ్రిజేంద్రరెడ్డి కూడా అక్కడికి వెళ్లేందుకు సిద్ధమవగా, పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఆయనను గృహనిర్బంధంలో ఉంచినట్లు సమాచారం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆళ్లగడ్డ రాజకీయాలు గతంలో కూడా ఎన్నో సంచలనాలకు కేంద్రంగా నిలిచాయి. ఇప్పుడు మరోసారి ఇద్దరు ప్రధాన నాయకుల మధ్య నేరుగా సవాళ్లు, ప్రతి సవాళ్లు సాగడంతో స్థానిక రాజకీయాలు మరింత వేడెక్కాయి. అయితే అహోబిలం చర్చకు వచ్చేందుకు గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి తన ఇంటి నుంచి బయలుదేరారు. కానీ శాంతి భద్రతల సమస్య దృష్ట్యా పోలీసులు ఆయనను ఇంటి బయటకు రాకుండా అడ్డుకున్నారు. గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులు కూడా తమను అహోబిలం వెళ్లేందుకు అనుమతివ్వాలని పోలీసులను కోరారు. పోలీసులు అందుకు అంగీకరించకపోవడంతో అఖిలప్రియకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ముందు నుంచే ఆళ్లగడ్డ రాజకీయం హీటెక్కింది. గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి వర్సెస్ భూమా అఖిలప్రియగా వార్ మొదలయింది. ఇప్పుడే ఇలా ఉంటే.. రానున్న కాలంలోఇంకెన్ని వివాదాలు తలెత్తుతాయోనన్న ఆందోళన ఆళ్లగడ్డ ప్రజల్లో నెలకొంది. మొత్తం మీద కేవలం రాజకీయ ఆధిపత్యం కోసమే ఇలాంటి ఆరోపణలు చేసుకుంటున్నారంటూ సొంత పార్టీ నేతలే కామెంట్స్ చేస్తున్నారు. వ్యవహారం ఎలా ముగుస్తుందో, ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు బయటకు వస్తాయో అన్న అంశంపై రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో కూడా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఇరు పార్టీల కార్యకర్తలు తమ తమ నాయకులకు మద్దతుగా నిలుస్తుండటంతో పరిస్థితిని అధికారులు నిశితంగా గమనిస్తున్నారు.

# షాపింగ్ మాల్స్ లక్ష్యంగా దొంగతనాలు ...!

**చోరీలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన అనంతపురం పోలీసులు**

**అతని వద్ద నుంచి ఓ కారు, నంబర్ ప్లేట్లు, ఇనుపరాడ్లు, కట్టర్లు, రూ.5.25 లక్షల నగదు స్వాధీనం**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** ఇళ్లల్లో చోరీ చేస్తే ఫీలవుతారని.. షాపింగ్ మాల్స్ లక్ష్యంగా చేసుకుని సినిమా స్టైల్‌లో చోరీలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఓ కారు, నంబర్ ప్లేట్లు, ఇనుపరాడ్లు, కట్టర్లు, రూ.5.25 లక్షల నగదును అనంతపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను విలేకర్ల సమావేశంలో అదనపు ఎస్పీ మహబూబ్ బాషా వెల్లడించారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆనంద్ అనే వ్యక్తిది బెంగళూరు సీఎస్ఆర్ పాళ్యం ప్రాంతం. షాపింగ్ మాల్స్‌ని లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడటం ఆనంద్ శైలి. ఇళ్లలో చోరీ చేస్తే కష్టపడి సంపాదించిన వారు ఫీలవుతారనే ఉద్దేశంతో.. ఆనంద్ షాపింగ్ మాల్స్‌లో చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఆనంద్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటుగా కర్ణాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో 33 కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. జూన్ 27న అనంతపురం పట్టణంలో ఉన్న డ్రెస్ సర్కిల్‌లో దొంగతనం జరిగింది. ఈ కేసును విచారించే క్రమంలో ఇది ఆనంద్ అనే దొంగ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. దీంతో అనంతపురం వన్ టౌన్, సీసీఎస్ పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుడు కోసం గాలించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు అదనపు ఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు.

# 68 మండలాల్లో డేంజర్

**విజయవాడ- సూర్య వాస్తవం :**

ఏపీలో వర్షాభావం కనిపిస్తోంది. జూలై రెండవ వారం దాటుతున్న ఆశించిన స్థాయిలో వర్షాలు పడడం లేదు. సాగునీటి జలాశయాలు, ప్రాజెక్టుల్లో నీరు లేదు. డెడ్ స్టోరేజ్ కు చేరుకున్నాయి నిల్వలు. మరోవైపు ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభమైంది కానీ.. వర్షాలు లేక ఆశించిన స్థాయిలో పనులు ముందుకు వెళ్లడం లేదు. అల్పపీడనం ప్రభావంతో అక్కడక్కడ వర్షాలు పడ్డాయి కానీ.. ప్రస్తుతానికి ముఖం చాటేసాయి. వరి విత్తనాలు చల్లి వర్షం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు అన్న దాతలు. ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే మాత్రం ఖరీఫ్ ప్రమాదకరమే అని అర్థం అవుతోంది. ఈ తరుణంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయింది. ఈ వాతావరణ విపత్తుని ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. ప్రధానంగా ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. అది మన రాష్ట్రంపై స్పష్టంగా కనిపించింది. నైరుతి రుతుపవనాల రాక కూడా ఆలస్యం అయ్యింది. జూన్ రెండో వారానికి రాష్ట్రానికి రుతుపవనాలు తాకాయి. తీవ్ర వర్షాభావం నెలకొంది. వర్షపాతం లోటు కనిపిస్తోంది. జూన్లో మైనస్ 25 వర్షపాతం లోటు నమోదు కాగా.. జూలైలో ఇప్పటివరకు మైనస్ 41 శాతం వర్షపాతం లోటు నమోదయింది. సాధారణంగా జూన్ నుంచి నవంబర్ వరకు నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తాయి. ఖరీఫ్ కు ఇవే ప్రధానం. ఈ సీజన్ మొత్తం మైనస్ 27% వర్షపాతం లోటుతో ముగిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి 13 జిల్లాల్లో 68 మండలాలు ఉన్నాయి. అందులో ఎల్ నినో ప్రభావం 105 మండలాలపై తీవ్రంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. 208 మండలాలపై మాత్రం మధ్యస్థ స్థాయిలో ప్రభావం ఉండనుంది. ప్రధానంగా శ్రీ సత్య సాయి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలపై ప్రభావం ఉండనుంది. మధ్యస్థ స్థాయి ప్రభావం కర్నూలు, నంద్యాల, చిత్తూరు, వైయస్సార్ కడప, తిరుపతి, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాలపై ఉండనుంది. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమ యింది. ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ కీలక సూచనలు చేస్తోంది.

**ఉరుములు, పిడుగులు.. ఆ జిల్లాలకు హై అలెర్ట్!**

ఏపీ వ్యాప్తంగా చల్లటి వాతావరణం కొనసాగుతోంది. అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. కానీ పూర్తిస్థాయిలో మాత్రం కురవడం లేదు. ఇంకా వర్షపాతం లోటు కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెదర్ అప్డేట్ ఇచ్చింది. నాలుగు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయని తెలిపింది. అయితే భారీ వర్షాలు నమోదు కావడం లేదు. ఎల్ నినో ప్రభావం స్పష్టంగా ఉంది. ఖరీఫ్ అదును దాటుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులపాటు కొనసాగితే ఇబ్బందికర పరిస్థితులు తప్పేలా లేవు. అయితే నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో కొంత ఆశలు రేగుతున్నాయి.ఐదు రోజులపాటు నైరుతీ రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈరోజు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో చెదురు మధురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ కనిపిస్తోంది. పిడుగులు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. రైతులతోపాటు పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.ఏపీ పై ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం తేలికపాటి వర్షాలు తప్ప.. భారీ వర్షాలు నమోదు కావడం లేదు. నైరుతి రుతుపవనాలు సైతం ఆలస్యం అయ్యాయి. పెద్దగా ప్రభావం సైతం కనిపించడం లేదు. ఖరీఫ్ పంటలపై ప్రభావం కనిపిస్తోంది. ఈ ఏడాది ఇలానే కొనసాగితే కష్టం అని రైతుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. మరోవైపు ఎల్ నినో హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ప్రత్యామ్నాయ పంటలను సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు ఈ పంటలపై సూచనలు అందిస్తున్నారు. ప్రధానంగా రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వర్షపాతం లోటు ఉంటుందని ముందుగానే అంచనా వేశారు. కానీ రైతులు ఆశలు పెట్టుకున్నారు.

## జేసీ అస్మిత్ రెడ్డి 'ప్రజా దర్బార్'

**- సమస్యల తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశం**





**తాడిపత్రి – సూర్య వాస్తవం :** తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) జేసీ అస్మిత్ రెడ్డి స్థానికంగా 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి తాడపత్రి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు ఇతర వ్యక్తిగత, గ్రామీణ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు లిఖితపూర్వకంగా అర్జీలు (వినతిపత్రాలు) సమర్పించారు.

**అధికారులకు ఎమ్మెల్యే కీలక ఆదేశాలు**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతులపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదు. ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, వారికి న్యాయం చేయాలి. అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించడం, వాటి పరిష్కారానికి ఆయన తక్షణమే చొరవ చూపడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

**- ముగ్గురు నిందితుల అరెస్ట్**



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** విడపనకల్లు మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని ఉరవకొండ ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, ప్రత్యేక బృందం సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. సూపరింటెండెంట్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. రవిచంద్ర నేతృత్వంలోని ప్రత్యేక బృందం విడపనకల్లు--కరకముక్కల బస్సు మార్గంలో వాహన తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో ఒక ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా సంచులతో వెళ్తున్న ముగ్గురిని ఆపి తనిఖీ చేశారు. సంచులలో ఏడు కార్టన్ పెట్టెలకు సంబంధించి, కర్ణాటకకు చెందిన 'హేవార్డ్స్ చీర్స్ విస్కీ' బ్రాండ్‌కు చెందిన 90 ఎంల్ సామర్థ్యం గల 672 టెట్రా ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ?మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న విడపన కల్లు గ్రామానికి చెందిన టి. ఆనంద్, టి. వీరేష్, టి. రాజేష్‌లను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మద్యం ప్యాకెట్లతో పాటు, రవాణాకు ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఉరవకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచేందుకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.?ఈ దాడుల్లో అనంతపురం ప్రత్యేక బృందం ఇన్‌స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, ఉరవకొండ ఎక్సైజ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి

## పివై.సుంకన్నకు ఘన సన్మానం



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉరవకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పివై.సుంకన్నకు స్థానిక దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం జరిగింది. మాదిగ రిజర్వేషన్ చైతన్య సమితి వ్యవస్థాపకులు వంకాయల గోవిందు ఆధ్వర్యంలో ఉరవకొండలోని ఆర్ అండ్ బి బంగ్లా ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**20 ఏళ్ల పత్రికా రంగ ప్రస్థానం**

ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా సుంకన్న పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవారధిగా ఉంటూ, సమాజంలో చైతన్యం తెచ్చేలా మరియు ప్రభుత్వం కళ్ళు తెరిచేలా ఆయన చేసిన రచనలు ఎంతో ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో విలేకరుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తూ, మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సుంకన్నకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ చైతన్య సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ వెంకటేశులు, దళిత సంఘాల నాయకులు అశ్వర్థ నారాయణ, ముష్టూర్.ఎర్రిస్వామి, వెలుగొండ ఓబయ్య, రేణుమాకులపల్లి సురేష్, సంజీవ, రాకెట్ల శ్రీరాములు, ఓబయ్య, వన్నూరు స్వామి, జల్లిపల్లి సురేంద్ర, షేక్షానపల్లి ఎహెజ్కేల్, చీకలగురికి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్ సుడిగాలి పర్యటన ..

**- సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- పలువురికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ జి.ఆదెన్న**



**అనంతపురం – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ జి.ఆదెన్న క్షేత్రస్థాయిలో శుక్రవారం విస్తృతంగా పలు ప్రాంతాలలో ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. తొలుత అనంతపురం నగరంలోని జీసస్ నగర్ సచివాలయం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కోర్టు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, కోర్ట్ రోడ్ లోని ప్రభుత్వ పాఠశాల, బుక్కరాయసముద్రం, నార్పల, కళ్యాణదుర్గం తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా సందర్శించి ఆర్టీ దరఖాస్తుల స్వీకరణ, వాటి సకాలంలో పరిష్కారం పెండింగ్ వివరాలను సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్టిఏ చట్టం ప్రజాస్వామ్యంలో పారదర్శకత జవాబుదారితనాన్ని పెంపొందించే కీలక సాధనమని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషనర్ . ముఖ్యంగా సమాచార హక్కు చట్టం– 2005 లోని సెక్షన్ 4 (1(ఎ) ఇతర శాసన బద్ధమైన బాధ్యతలను పాటించడంలో ప్రాథమికంగా వైఫల్యం చెందిన పలువురు పి ఐ ఓ లకు తనిఖీల భాగంగా షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్లు 18(3) 18 (4 )మరియు 19 (8) (ఏ) కింద తనిఖీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నిర్వహించిన తనిఖీలలో పలు లోపాలను గుర్తించడం జరిగిందని అదేవిధంగా నిబంధనలో ఉల్లంఘనలు జరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సిటిజన్ చార్టర్ ప్రదర్శించ బడలేదని మరియు సదరు ఆయా పిఐఓలు ఆర్టిఐ చట్టం పట్ల అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరికొన్నిచోట్ల ప్రజా సమాచార అధికారి మరియు మొదటి అప్పిలేట్ అధికారి పేర్లు మరియు సంప్రదింపు వివరాలు చూపే డిస్ప్లే బోర్డులు కార్యాలయంలో లేనందున వాటిని సక్రమంగా ప్రదర్శించాలని సూచించారు. తన పర్యటనలో ప్రాథమిక పరిశీలనలో బాధ్యతలను పాటించడంలో ప్రాథమికంగా విఫలమైన వారికి సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 19 (8)(ఎ) కింద షోకాస్ నోటీసులను జారీ చేయడం జరిగిందని ఈ నోటీసులు అందిన15 రోజులలోపు వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించినట్లు పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించడంలో విఫలమైతే అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి నోటీసులు ఇవ్వకుండానే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ రాష్ట్ర సమాచార కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రథమ అప్పీల్ల అధికారులు,ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు చట్టంలోని నిబంధనలు దరఖాస్తుల పరిష్కారం ఆపిల్ల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని కమిషన్ సూచనలను అధికారులు తప్పనిసరిగా అమలు చేసే ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు.

**షోకాజు నోటీసుల వివరాలు ఇలా ఉన్నాయి...**

అనంతపురంలోని 39,45, 48 సచివాలయం అడ్మిన్ మరియు పి ఐ ఓ రఘునాథ్, జిల్లా కోర్టు నిర్మల, ప్రభాకర్, టూ టౌన్ ఎస్ఐ పుల్లయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సూపరిటెండెంట్ సంధ్యా, మేనేజర్ అబ్దుల్ ఖయ్యూం తదితరులకు షో కా జ్ నోటీసులు జారీ అయ్యాయి..అలాగే బుక్కరాయసముద్రం తాసిల్దార్ ,పంచాయతీ కార్యాలయాలు, నార్పల తాసిల్దార్ ,ఎంఈఓ, ఆత్మకూరు తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలు కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయాలను గౌరవ రాష్ట్ర సమాచార కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన రాష్ట్ర సమాచార కమిషనర్ ...**

అనంతపురం నగరంలోని కోర్ట్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా రాష్ట్ర సమాచార కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించి కొంతమంది విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం సిటిజన్ చార్టులను నిబంధన మేరకు ఏర్పాటు చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఇప్పటినుండే కష్టపడి ఇష్టపడి బాగా చదవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.నీటి వసతి కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించిన కమిషనర్... పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం మంచినీటి పైపులైన్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, రెండవ పట్టణ సిఐ పుల్లయ్య, ఎస్సై రామకృష్ణ వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు , సచివాలయ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుపై ఆన్‌లైన్ నిఘా.. వేగంగా పరిష్కారమే లక్ష్యం

**పీజీఆర్ఎస్‌తో ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం**

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**కనేకల్ – సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యుత్తమ వేదికగా నిలుస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కనేకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత రెండేళ్లలో రాయదుర్గం నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో చాలా సార్లు ప్రజా దర్బార్ నిర్వహించి 933 ఫిర్యాదులు స్వీకరించి 816 పరిష్కరించామన్నారు. వాటిలో ఆర్థిక, కుటుంబ, కోర్టు వివాదాలతో ముడిపడి ఉన్న కొన్నింటికి మాత్రం పరిష్కారం కాస్త ఆలస్యం అవుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలే అధికంగా వస్తున్నాయని, వాటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని చెప్పారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ముఖ్యమంత్రి స్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు, ప్రజాప్రతినిధులు కూడా వాటిని సమీక్షించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. త్వరత్వరగా సమస్యలు పరిష్కారం అవుతుండటంతో ప్రజలు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. తమ చేతుల మీదుగా వీటికి పరిష్కారం సూచిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడకుండా, సుఖసంతోషాలతో జీవించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీజీఆర్ఎస్ వంటి సమర్థవంతమైన వ్యవస్థను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేసి, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసిల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, చంద్రమౌళి,మండల పార్టీ అధ్యక్షుడు వన్నారెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, ఆది,రైస్ మిల్ చంద్ర, చాంద్ తదితరులు పాల్గొన్నారు.



## మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో 'జన ఔషధి కేంద్రం' ప్రారంభం

**మడకశిర – సూర్య వాస్తవం :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాస్ మూర్తి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని వారు ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్కెట్‌లో లభించే ఖరీదైన మందులతో పోలిస్తే, జన ఔషధి కేంద్రాలలో అతి తక్కువ ఖర్చుతోనే అత్యంత నాణ్యమైన జెనరిక్ మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ప్రతి నెలా మందులు వాడేవారికి ఈ కేంద్రం ఒక గొప్ప వరమని పేర్కొన్నారు. ?ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వైద్య ఖర్చులను తగ్గించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మీ ఓటు మీహక్కును 14 లోపు సరిచేసుకోండి :ఎమ్మార్వో షర్మిల

**గడువులోపు ఫారం సమర్పించకపోతే ఓటు గల్లంతే**



**పామిడి– సూర్య వాస్తవం:** ఎస్ఐ ఆర్ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ కొనసాగుతూ ఉన్నదని, ఈ ప్రక్రియ జులై 14 వరకు గడువు ఉందని అంత లోపల మీకు అందిన ఎన్యూమరేషన్ ఫారంను పూర్తిచేసి గడువు లోపల మీ ప్రాంతం బి ఎల్ వో లు కు ఇవ్వాలని అలా ఇవ్వని ఎడల ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరు లేకపోయే అవకాశం ఉందని మీ ఆలస్యం వల్ల మీ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు తెలియజేశారు ఆలస్యం చేయ కుండా పారం పూర్తి చేసి సమర్పించడం మంచిదన్నారు.తక్షణమే మీ ఆధార్ కార్డు జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్ పాస్ ఫోటో, తీసుకొని వచ్చి మీకు ఫారం అందించిన విఎల్‌ఎను తక్షణం కలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు తెలియజేశారు.

# సూపర్ వైజర్ వేధింపులపై అంగన్వాడీల ఆగ్రహం...?

- వర్కర్ నుంచి సూపర్వైజర్ వరకు ఒకే మండలంలో తిష్ట
- బలవంతపు రాజీనామా చేయిస్తున్నట్లు అమాయకుల ఆవేదన
- నెలవారీ చిట్టీలు వేయాలని, లేకపోతే వేధింపులకు గురి చేస్తున్నట్లు కన్నీళ్లు
- ప్రాజెక్ట్ అధికారిణి చెబితే.. సర్దుకుపోవాలని చెబుతున్నట్లు ఫిర్యాదు
- ఓ మంత్రి పేరు చెప్పుకొని.. అక్రమంగా వసూళ్లకు తెర
- అండగా నిలుస్తున్న అధికార పార్టీలోనింకొందరు మండల నాయకులు
- తమపై భర్త సైతం పెత్తనం చేస్తున్నట్లు మండిపాటు
- న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ఎదుట దీక్షలకు కూర్చుంటామని ప్రకటన
- జాయింట్ కలెక్టర్, ఐసీడీఎస్ పీడీకి రాతపూర్వకంగా ఫిర్యాదు


ఫైల్ ఫోటో

**పుట్టపర్తి– సూర్య వాస్తవం :** గోరంట్ల మండలంలో ఐసీడీఎస్ గ్రేడ్–2 సూపర్వైజర్ నాగరాణి వేధింపులపై అక్కడి అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ధ్వజమెత్తారు. ఆమె బారి నుంచి తమను కాపాడాలని, ప్రశాంతంగా పని చేసుకునే వాతావరణం కల్పించాలని కోరుతూ శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐసీడీఎస్ పీడీకి శుక్రవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సుమారు 30 నుంచి 40 మంది వర్కర్లు, ఆయాలు మూకుమ్మడిగా పీడీ కార్యాలయానికి చేరుకున్నారు. సూపర్వైజర్ నాగరాణి వేధింపులను వివరిస్తూ అర్జీ రూపంలో వాటిని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారు విలేఖర్లతో మాట్లాడారు. సూపర్ వైజర్ నాగరాణి మండలంలో అంగన్వాడీ వర్కర్ గా చేరి, ఇప్పుడు సూపర్వైజర్ గా కొనసాగుతోందని పేర్కొన్నారు. అయితే సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదన్న నిబంధనలను అధికారులు తుంగలో తొక్కి, వర్కర్ గా పని చేసిన సొంత సెక్టార్, అది కూడా సొంత మండలంలో సూపర్వైజర్ గా నియమించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆమె అక్రమాలకు అంతు లేకుండాపోయిందని ఆరోపించారు. ప్రతి నెలా అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు చిట్టీలు వేయాలని, లేకపోతే వేధింపులకు గురి చేస్తున్నట్లు బాధపడ్డారు. చిట్టీ ఏ నెల ఎవరు, ఎంతకు పాడారో కూడా వివరాలు చెప్పదన్నారు. అడిగితే టార్గెట్ చేస్తుందని వాపోయారు. ఇక ఆమె భర్త కూడా తమపై పెత్తనం చెలాయిస్తున్నట్లు ఆరోపించారు. సెలవు కావాలన్నా, సెంటర్ విజిట్ కు వచ్చినా.. ఖర్చులన్నీ భరించడంతో పాటు రూ. 2 వేల నుంచి రూ. 5 వేల వరకు సమర్పించుకుంటే గానీ ఒప్పుకోదన్నారు. లేదంటే రిమార్క్ లు రాసి, జీతాల్లో కోత పెడతానంటూ బెదిరిస్తోందన్నారు.

**ఓ మంత్రి పేరు చెప్పి వసూళ్లు**

శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఓ మంత్రి తనకు చాలా క్లోజ్ అని, చెప్పి వేలకు వేలు గుంజుతోందని బాధిత అంగన్వాడీలు ఆరోపించారు. టీడీపీకి చెందిన మండల నాయకులు కొందరి పేర్లు, మరి కొందరు పేర్లు చెప్పి తమతో డబ్బులు వసూలు చేస్తోందని కూడా వాపోయారు. లేదంటే మీపై చర్యలు తీసుకుంటానని, అవసరమైతే సస్పెండ్ చేస్తానంటూ బెదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గిట్టని వారిపై అధికార్లకు చాడీలు చెప్పి ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు కూడా లేకపోలేదని బాధపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ఉద్యోగోన్నతి కల్పించిన నేపథ్యంలో ఓ మంత్రితో పాటు, ప్రాజెక్ట్ అధికారిణి పేర్లు చెప్పి ఒక్కో వర్కర్ నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు.

**ప్రాజెక్ట్ అధికారిణి అండతోనే ఇలా..**

సోమందేపల్లి ప్రాజెక్ట్ అధికారిణి అండ చూసుకొని తమ సూపర్వైజర్ నాగరాణి మరింత బరితెగిస్తోందని కూడా అంగన్వాడీలు ఆరోపించారు. తమకు జరుగుతున్న అన్యాయం, తాము ఎలాంటి వేధింపులకు గురవుతున్నామో సీడీపీఓకు వివరిస్తే.. ఆమె విచారణ చేసి, న్యాయం చేయాల్సిందిపోయి.. సూపర్వైజర్ కు వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే వసూళ్లలో సీడీపీఓకూ వాటా అందుతోందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం, గుడ్లు, పాలు సహా మెటీరియల్ సరఫరా చేయకపోయినా చేసినట్లు తమతో సంతకాలు చేయించుకుని సీడీపీఓ, సూపర్వైజర్ స్వాహా చేస్తున్నారని కూడా ఆరోపించారు.

**వేధింపుల నుంచి కాపాడకపోతే ఆందోళనకు దిగుతాం**

సోమందేపల్లి ప్రాజెక్ట్ అధికారిణి అండతో తమను వేధింపులకు గురి చేస్తున్న గోరంట్ల మండల సూపర్వైజర్ నాగరాణిపై సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ముక్తకంఠంతో కోరారు. ఈ విషయంలో అవసరమైతే కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగుతామని ప్రకటించారు.

# మిరప రైతాంగంలో గుబులు..

- వాన దేవుడికై ఎదురు చూస్తున్న రైతన్నలు
- బోరు బావుల కింద జోరుగా నాట్లు



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** విడపనకల్ మండలంలో మిరప సాగు రైతులను వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకవైపు బోరు బావుల కింద సాగు ముమ్మరంగా సాగుతుండగా, జీబీసీ –హెచ్చెల్సీ కాలువలపై ఆధారపడిన రైతులు మాత్రం నీరు ఎప్పుడు విడుదలవుతుందా అని సందిగ్ధంలో పడ్డారు. ?డ్యాంలో చేరని నీరు.. పెరిగిన కౌలు భారం ?గత ఏడాది మిరప పంటకు ఆశించిన లాభాలు రావడంతో, ఈ ఏడాది మరింత ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులు భావించారు. కాలువ కింద భూములను ఎకరాకు రూ. 50 వేల వరకు భారీ కౌలు చెల్లించి మరి సిద్ధం చేసుకున్నారు. అయితే, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర డ్యాంకు నీటి ప్రవాహం నిలిచిపోయింది. కర్ణాటకలోని కూడ్లిగి, శివమొగ్గ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడితేనే డ్యాంలోకి నీరు చేరుతుందని, అప్పుడే తమకు సాగునీరు అందుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

**బోరు బావుల కింద జోరుగా నాట్లు**

కాలువ నీటి లభ్యత లేకపోయినా, బోరు బావుల సదుపాయం ఉన్న రైతులు జూన్ మూడో వారం నుంచే నర్సరీల ద్వారా తెచ్చిన 15 రోజుల మిరప నారుతో నాట్లు వేయడం ప్రారంభించారు. జూలై మొదటి వారంలోనే సాధారణ సాగు ప్రారంభం కావాల్సి ఉన్నా, వర్షాలు ముఖం చాటేయడంతో కాలువ రైతులు మాత్రం కేవలం మడులు కట్టి వాన దేవుడి కోసం నిరీక్షిస్తున్నారు.

**ఆగస్టు 15 వరకు సమయం ఉంది: ఏఓ పెన్నయ్య**

మిరప రైతులు వర్షాలు ఆలస్యమయ్యాయని ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఆగస్టు 15వ తేదీ వరకు మిరప నాట్లు వేసుకోవడానికి అనుకూలమైన సమయం ఉంది. ప్రస్తుతం కాలువల కింద పొలాలు సిద్ధం చేసుకున్న రైతులు, రాబోయే రోజుల్లో వర్షాలు పడి కాలువలకు నీరు వస్తే సాగును వేగవంతం చేయవచ్చు.

## అభాగ్యులకు అండగా స్ఫూర్తి సంస్థ
## మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి సభ్యులు



**డోన్ – సూర్య వాస్తవం :** డోన్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో రోడ్డు పక్కన సరైన నీరు ఆహారం లేక అత్యంత దీన స్థితిలో, ఆపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పేరు, వివరాలు తెలియని ఇద్దరు అభాగ్యులను స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు రక్షించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని గమనించిన సభ్యులు, వెంటనే స్పందించి వారికి సపర్యలు చేశారు. తక్షణమే వారిని స్థానిక డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం డోన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు డోన్ పోలీస్ వారి సహకారంతో కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. స్పృహ లేని స్థితిలో ఉన్న అభాగ్యుల దీనస్థితిని చూసి చలించిన స్ఫూర్తి సభ్యులు సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలు కాపాడిన 'స్ఫూర్తి' సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సభ్యులు మాట్లాడుతూ ?నిస్సహాయులకు, దీనులకు సహాయం చేయడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, నారాయణ స్వామి, శివయ్య, కటారుకొండ రమణ, కానిస్టేబుల్ ఆలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు లోపు ప్రత్యేక ఓటర్ల జాబితా
## సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి

- 167- నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి



**తిరుపతి – సూర్య వాస్తవం:** ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు నగరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా ప్రక్రియను పూర్తి చేయాలని 167- తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని పరసాల వీధి, మర్రి చెన్నారెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా ఇచ్చిన అన్ని ఎన్యుమరేషన్ పారాల్లో పొరపాట్లు లేకుండా స్వయంగా పరిశీలించి స్వీకరించాలని తెలిపారు. ఈ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ యొక్క ప్రాధాన్యత ను వివరించాలని తెలిపారు. సీనియర్ సిటిజన్లు (వృద్ధులు) స్వయంగా వచ్చి తమ ఎన్యుమరేషన్ పారాలను ఇస్తున్నారని తెలిపారు. యువత చురుగ్గా పాల్గొని తమ ఓట్లను నమోదు చేసుకోవాలని, మీ ఇంటికి ఇచ్చిన ఎన్యుమరేషన్ పారాలను బూత్ లెవెల్ ఆఫీసర్ కు అందజేయాలని తెలిపారు. ఈ 14 వ తేదీ గడువు ముగుస్తుందని ఈ లోపు అందరూ స్పందించి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా స్వర్ణవార్డు సచివాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఆర్వో లు మూర్తి, రఫీ, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్లు



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి, ఆర్ఎస్,ఎస్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్,ప్రతాప్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడేవాడు.మొన్న సాయంత్రం సీరియస్ గా ఉండడంతో కుటుంబ సభ్యులు.అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు.నాలుగు రోజుల నుండి ఏమితినకపోవడంతో నిన్న రాత్రి నుండి ఆయనకు ఆయాసం,ఎక్కువై ఈరోజు ఉదయం ఆయన మృతి చెందారు.విషయంఓ తెలుసుకున్న నజిర్ గుత్తి, గుత్తి ఆర్ఎస్, ఆటో డ్రైవర్లు అందరూ కలసి తమ వంతు సహాయంగా రూ.6,500 మృతుడి కుమారునికి ఇచ్చారు. తనకు సహకరించిన,గుత్తి,గుత్తి ఆర్ఎస్,ఆటో డ్రైవర్లుకు పేరు పేరు నా ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.సామాజిక కార్యకర్త ఆటో నజీర్.

## మట్కా నిరహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీస్‌లు



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి సీఐ రామారావు సమక్షంలో ఎస్ఐ సురేష్, సిబ్బందితో కలిసి పత్తికొండ రోడ్డులో ఉన్న టువంటి రైల్వే బ్రిడ్జి కింద ముగ్గురు వ్యక్తుల్లో మొదటి వ్యక్తి నీలి వెంకటేశు గుత్తి ఆర్ఎస్ ఇతనీపై గతంలో మట్కా కేసులు ఉన్నాయి. రెండో వ్య క్తి చంద్రశేఖర్ రెడ్డి బసినేపల్లి, మూడో వ్యక్తి మల్లారెడ్డి బసినేపల్లి 2,3 వ్యక్తులపై గతంలో మట్కా కేసులు లేవు. ఈ ముగ్గురు వ్యక్తులు మట్కా నిర్వహిస్తుంటే వారిని పట్టుకుని వా రి నుంచి రూ.4,8300రూపాయలను సీజు చేసి, కేసు నమోదు చేశారు.

## సాఫ్ట్వేర్ శీన నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ మేట్స్



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలో సాఫ్ట్వే ర్ ఉద్యోగి శీన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ బార్ గ్రౌండ్ మేట్స్ రాప్తాడు మండలం టిడిపి నాయకులు సోమరా రామకృష్ణయ్య ( అర్. కే)ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి .... సాఫ్ట్వేర్ శీనాకి , వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమనికి మెడికల్ శీన, బాల నాగయ్య, వీరయ్య, సీనియర్ క్రైమ్ రిపోర్టర్ సులేమాన్, నానీ తదితరులు పాల్గొన్నారు.

## మూడు గంటల విద్యుత్ కోత..

- వేంపల్లె ప్రజలకు ముందస్తు హెచ్చరిక
- లైన్ల నిర్వహణ, ట్రీ కటింగ్ పనుల నేపథ్యంలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వేంపల్లె మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం (జూలై 11) ఉదయం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించారు. 11 కేవీ గవి మల్లేశ్వర ఫీడర్ పరిధిలో అత్యవసర లైన్ల నిర్వహణతో పాటు చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కటింగ్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు వేంపల్లె విద్యుత్ శాఖ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) మైకేల్ జాక్సన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంఎంఆర్ కళ్యాణ మండపం, సాదక్ రైస్ మిల్, రవి రెడ్డి పెట్రోల్ బంక్, జీపుల స్టాండ్ పెట్రోల్ బంక్, వాటర్ వర్క్స్, పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఆర్ నగర్, పుల్లయ్య తోట, సప్తగిరి రైస్ మిల్, గండి రోడ్, ఇమామ్ నగర్, తిరుమల హాల్ పరిసరాలు, మటన్ సెంటర్, గాంధీ రోడ్, అర్ధ కేజీ సందు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిర్వహణ పనులు చేపడుతున్నామని ఏఈ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయ సమయాన్ని ముందుగానే గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మూడ్నెళ్లుగా నిలిచిన రూ.1,321 కోట్ల రహదారి..

**- వేంపల్లె -చాగలమర్రి రోడ్డుకు మోక్షం ఎప్పుడు?**
**- భూసేకరణ జాప్యంతో నిలిచిపోయిన జాతీయ రహదారి విస్తరణపై తులసి రెడ్డి ప్రశ్న**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె --చాగలమర్రి జాతీయ రహదారి విస్తరణ పనులు మంజూరై మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంపై రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "వేంపల్లి--చాగలమర్రి రోడ్డుకు మోక్షం లేదా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం వేంపల్లె లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వేంపల్లె--వీరపునాయునిపల్లి--ఎర్రగుంట్ల--ప్రొద్దుటూరు--కొర్రపాడు--రాజుపాలెం --చాగలమర్రి మార్గంలో ఉన్న జాతీయ రహదారి--440ను రెండు/నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం 2023--24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,321.02 కోట్లతో ఆమోదం తెలిపిందన్నారు. దాదాపు 78.95 కిలోమీటర్ల మేర విస్తరించే ఈ ప్రాజెక్టుకు టెండర్లు కూడా పూర్తయ్యాయని, ఎన్ఎస్పీఆర్ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు పనులు అప్పగించినట్లు తెలిపారు. అయితే, జిల్లా రెవెన్యూ యంత్రాంగం భూసేకరణ ప్రక్రియను ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో మూడు సంవత్సరాలుగా పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని విమర్శించారు. ఈ జాప్యం కారణంగా వేలాది మంది ప్రయాణికులు, రైతులు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని భూసేకరణను వేగంగా పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డాక్టర్ తులసి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు మరింత ఆలస్యం కాకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వేంపల్లె అభివృద్ధికి కొత్త దిశ..

# పంచాయతీ ఈఓగా జీ.కవిత బాధ్యతల స్వీకరణ

**- ప్రజా సమస్యల పరిష్కారమే తొలి లక్ష్యం..**
**- ప్లాస్టిక్ రహిత వేంపల్లెకు ప్రజల సహకారం కోరిన నూతన ఈఓ**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు తీసుకురావాలనే సంకల్పంతో నూతన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిణి (ఈఓ) జీ. కవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పంచాయతీ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈఓ కవిత, గ్రామ ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. సమస్యలను కార్యాలయ స్థాయిలో కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న ఆమె, ప్రతి కుటుంబం పంచాయతీ కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీ చెత్త సేకరణ వాహనాలను వినియోగించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వేంపల్లెను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య పాల్గొని నూతన ఈఓకు శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ సిబ్బంది శివరామ్, చాను, గౌస్, రాహుల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు. నూతన ఈఓ జీ. కవిత ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పరిశుభ్రమైన, పర్యావరణ హితమైన వేంపల్లె నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# డీసీసీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన దర్బార్



**రాయచోటి-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, డిసిసి ఉపాధ్యక్షుడు దర్బార్ భాష తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కొన్ని అనివార్య కారణాలవల్ల పదవికి రాజీనామా చేసినట్లు ఆయన చెప్పారు. మొన్న ఈమధ్య డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ తన పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలువురు ముఖ్య పార్టీ నాయకులు వలస రాజీనామా పత్రాలు సమర్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ఉర్దూ పాఠశాలను పునః ప్రారంభించండి

**- కమిషనర్, ఎంఈఓలకు కాంగ్రెస్ పార్టీ నేతల వినతి**



**కడప- సూర్య వాస్తవం:** కడప నగరంలోని గుర్రాలగడ్డ, బ్రాహ్మణ వీధిలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ శుక్రవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భవాని ప్రసాద్, కడప మండల విద్యాశాఖ అధికారి రఫీక్ అహ్మద్ లకు వేర్వేరుగా సమర్పించిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. సుమారు 40 ఏళ్ల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల వేల మంది విద్యార్థులకు విద్యాబోధన అవకాశం కల్పించిందన్నారు. అయితే ఇటీవల ఉపాధ్యాయుల నియామకం, పాఠశాల నిర్వహణ లోపాలు ఇతర సమస్య లతో పాఠశాలలో విద్యార్థులు తగినంత మంది లేరని సదరు పాఠశాలను అధికారులు తాత్కాలికంగా మూసి వేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కగా చదువుకునే అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం ఓ వైపు ప్రచారం చేయడం, అందుకు విరుద్ధంగా ఉర్దూ పాఠశాలను మూసివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. స్థానిక గుర్రాలగడ్డ ప్రాంతం ప్రభుత్వ గుర్తింపు పొందిన మురికివాడగా పేర్కొన్నారు. అక్కడ నిరుపేద ముస్లింలు నివసిస్తున్నారని వారికి ప్రభుత్వ ఉర్దూ పాఠశాల మినహా ఇతర పాఠశాలల్లో చదివే ఆర్థిక శక్తి లేదన్నారు. ఈ పాఠశాల మూసివేతతో అక్కడ చదువుకునే పిల్లలు చదువు మానేసి బాల కార్మికులుగా వివిధ పనుల్లో వెళు చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వెంటనే పాఠశాలను పునః ప్రారంభిస్తే పేద పిల్లలు విద్యావంతులవుతారని వారు కోరారు. ప్రభుత్వం పాఠశాలలను కుంటి సాకులతో మూసివేయడం సబబు కాదన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివే శక్తి అక్కడి విద్యార్థుల కు లేదన్నారు. నిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం పై అధికారులు వెంటనే దృష్టి సారించాలని కోరారు. లేదంటే ఈ విద్యా సంవత్సరం పూర్తిగా విద్యార్థులు నష్టపోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధికారులను కలిసిన వారిలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు హమీద్, రఫీ ఖాన్ తదితరులు ఉన్నారు.

# జనాభా - దేశ సంపదగా మారాలంటే నాణ్యతే ప్రమాణం

**-- ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఒక ఆలోచన**
**- "బాధ్యతతో తీసుకున్న కుటుంబ నిర్ణయమే సమాజ ప్రగతికి తొలి అడుగు."**
**- "సంక్షేమం, ఆరోగ్యం, విద్య కలిసినప్పుడే జనాభా దేశ సంపదగా మారుతుంది."**
**- "జనాభా భారమైతే సమస్య... సమతుల్య జనాభా అభివృద్ధికి బలం."**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం జనాభా పెరుగుదల, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం, మహిళల సాధికారత, భవిష్యత్ తరాల అభివృద్ధి వంటి అంశాలపై సమాజంలో చైతన్యం కల్పించడమే. జనాభా అనేది కేవలం సంఖ్యల సమాహారం కాదు; అది ఒక దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక భవిష్యత్తును నిర్దేశించే శక్తి.

ఒకప్పుడు "చిన్న కుటుంబమే చింతలేని కుటుంబం" అనే నినాదంతో కుటుంబ నియంత్రణకు దేశవ్యాప్తంగా పెద్దపీట వేశారు. ఆ సమయంలో పెరుగుతున్న జనాభా దేశ వనరులపై ఒత్తిడిని పెంచుతుందనే ఆందోళన సహజం. అయితే కాలం మారింది. నేడు కొన్ని రాష్ట్రాల్లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోంది. వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా, భవిష్యత్తులో ఉత్పాదక యువశక్తి కొరత ఏర్పడే అవకాశాలు నిపుణులను, ప్రభుత్వాలను కొత్త కోణంలో ఆలోచించేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబాలకు రూ. 5,000 ప్రోత్సాహకం అందించే నిర్ణయాన్ని ప్రకటించడం విధానపరంగా చర్చనీయాంశంగా మారింది. జనాభా సమతుల్యతను కాపాడడం, భవిష్యత్ అవసరాలకు తగిన యువ జనాభాను ప్రోత్సహించడం వంటి లక్ష్యాల దిశగా ఈ చర్యను ప్రభుత్వం చూస్తోంది. అయితే కుటుంబ పరిమాణం అనేది ప్రభుత్వ ప్రోత్సాహకాలతో మాత్రమే నిర్ణయించబడే అంశం కాదు. ప్రతి కుటుంబం తమ ఆర్థిక స్థోమత, తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితి, పిల్లలకు అందించగల విద్య, పోషణ, భవిష్యత్ అవకాశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకోవాలి. పిల్లల సంఖ్య కంటే వారికి అందించే అవకాశాలు, విలువలు, జీవన ప్రమాణాలే సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. జనాభా దేశానికి అపారమైన సంపద. సరైన విద్య, మెరుగైన ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధితో కూడిన యువశక్తి ఉంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం, విజ్ఞాన సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. అదే సమయంలో అదుపు లేని జనాభా పెరుగుదల విద్య, వైద్యం, ఉపాధి, ప్రకృతి వనరులు, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడిని సృష్టిస్తుంది. అందుకే సమతుల్య జనాభాతో పాటు నాణ్యమైన మానవ వనరుల నిర్మాణం అత్యంత కీలకం.

ప్రపంచ జనాభా దినోత్సవం మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది. జనాభా పెరగడం లేదా తగ్గడం ఒక్కటే అభివృద్ధికి ప్రమాణం కాదు. ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన, నైపుణ్యంతో కూడిన, బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దగలిగితేనే దేశ భవిష్యత్తు బలపడుతుంది. ప్రభుత్వ విధానాలు ప్రజల్లో చర్చకు దారితీయవచ్చు; కానీ ప్రతి కుటుంబం వివేకంతో, భవిష్యత్ బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయమే సమాజ శ్రేయస్సుకు నిజమైన పునాది. "జనాభా పరిమాణం కాదు... జనాభా నాణ్యతే దేశ ప్రగతికి నిజమైన ప్రమాణం."

**- బొల్లు రామమోహన్ రచయిత, పోరుమామిళ్ల**

## విలేకరులను, ఓటర్లను సైతం దురుసుగా

# ప్రవర్తించిన బిఎల్ఓపై చర్యలు తీసుకోవాలి

**- తహశీల్దార్, ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** బాధ్యత గల ఒక అధికారి ఓటర్ల సవరణ(సర్) ప్రోగ్రాంలో నిర్లక్ష్యంగా దురుసుగా ఓటర్లను, విలేకరిని సైతం దురుసుగా ప్రవర్తించిన బిఎల్ఓ పై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక విలేకరులు అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామం నందు వార్డులో ఉన్న ఓటర్లను మరియు విలేకరిని ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా సమాచారం కోసం ఆ వార్డు బిఎల్ఓ చంద్ర ను ఫోనులో సంప్రదించాలనుకున్న విలేకరిని దురుసుగా మాట్లాడడమే కాకుండా మాట్లాడుతున్నంగనే నిర్లక్ష్యంగా ఫోన్ కట్ చేసిన బిఎల్ఓ పై చర్యలు తీసుకోవాలని బి.మఠం తహశీల్దార్ ఎంపీడీవోలకు స్థానిక విలేకరుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆవుల దస్తగిరి నాయుడు, అధ్యక్షులు సారె రామానాయుడు, ప్రధాన కార్యదర్శి పత్తి సురేష్ శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగింది. విధి నిర్వహణలో ఉన్నటువంటి బిఎల్ఓ ఆ వార్డులో ఉన్నటువంటి ఓటర్లను సయితం దురుసుగా మాట్లాడటమే కాకుండా యక్ష ప్రశ్నలన్నీ వేసి ఓటర్లను తికమక పరుస్తూ, ఆయనకు సమాధానం చెప్పలేక ఈ ఓటు కూడా మాకు వద్దులే అనేశీత విసుగు తెప్పిస్తున్న బిఎల్ఓపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక విలేకరులు మండల అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలియజేశారు. అదే కాకుండా రామాలయం వద్ద కూర్చుని అందర్నీ అక్కడికే పిలిపించుకొని ఓటర్లను దురుసుగా మాట్లాడుతూ అందరితో వాదనలకు తిరుగుతూ ఉండటాన్ని వారు తీవ్రంగా దుయ్యబుట్టారు. ఇతను సోమిరెడ్డి పల్లె-1 సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేయుచున్న సమయంలో కూడా అక్కడికి వచ్చిన వారిని కూడా ఇలాగే ప్రవర్తించేవాడని అక్కడ పనిచేయుచున్న కొందరు సమాచారం అందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిఎల్ఓ చంద్రపై చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వారా ఫిర్యాదు చేశారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాస గృహ పునర్నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మఠాధిపతి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చారిత్రక నివాస గృహ పునర్నిర్మాణ పనులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారు శుక్రవారం శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ కార్య క్రమానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, శుభదినమైన శుక్రవారం మఠాధిపతి స్వయంగా నివాస గృహం వద్ద టెంకాయ కొట్టి, వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాస గృహానికి ఆనుకుని ఉన్న పురాతన శ్రీ సీతారామాల యాన్ని దర్శించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి, ప్రధాన అర్చకులు బ్రహ్మయ్య స్వామి, బేస్తవారిపేట అర్చకులు కేశవ, కంది మల్లయ్య పుర గ్రామప్రజలు, మఠ సిబ్బంది పాల్గొన్నారు.

## లెనిన్ టీమ్‌కు సమంత విషెస్




అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు రావడంతో సినీ పరిశ్రమ నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ సమంత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినిమా విడుదల రోజునే 'లెనిన్' ట్రైలర్‌ను షేర్ చేస్తూ చిత్ర బృందానికి ఆమె బెస్ట్ విషెస్ తెలియజేయడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత తన పోస్ట్‌లో.. ఇప్పటికే బ్లాక్‌బస్టర్ వైబ్స్ కనిపిస్తున్నాయి. మొత్తం టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపింది. ముఖ్యంగా అఖిల్‌కు కూడా విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె చేసిన ఈ పోస్ట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇటీవల సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమా గురించి 'లెనిన్' ప్రమోషన్స్‌లో అఖిల్ కూడా సానుకూలంగా స్పందించారు. షూటింగ్ పనుల్లో బిజీగా ఉండటంతో ఇంకా సినిమా చూడలేదని చెబుతూ, లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో యాక్షన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం తనకు నచ్చిందని, సమంతకు మంచి విజయం దక్కడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అఖిల్ సినిమాకు సమంత కూడా అదే తరహాలో శుభాకాంక్షలు తెలియజేయడంతో ఇద్దరి మధ్య ఉన్న పరస్పర గౌరవం మరోసారి హైలైట్ అయింది. వ్యక్తిగత అంశాలను పక్కనబెట్టి మంచి సినిమాలను, సహచర నటీనటులను ప్రోత్సహించడం ప్రశంసనీయమని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.

## రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం



టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు.

# విజయ్ జన నాయగన్‌కు ఎ సర్టిఫికెట్

## పలు మార్పులు సూచించిన సెన్సార్ బోర్డు




తమిళనాడు సీఎం, నటుడు విజయ్ కథానాయకుడిగా, హెచ్.వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రం ఎట్టకేలకు సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అయితే మొత్తం మూడు గంటల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాలో దాదాపు 12 కీలక మార్పులు చేయాలని బోర్డు సూచించింది. ఇందులో భాగంగా విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని. అలాగే 'అంబేద్కర్ చట్టం' అనే డైలాగ్‌ను మార్చాలని, ఓ పుస్తకం కవర్‌పై అంబేద్కర్ ఉన్న విజువల్స్‌ను సవరించాలని బోర్డు స్పష్టం చేసింది. ఇక దేశభక్తికి సంబంధించిన అంశాల్లో భాగంగా భారత జాతీయ జెండా కింద పడుతున్నట్లు ఉన్న ఒక కీలకమైన షాట్‌ను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వీటితో పాటు సినిమాలో 'రంగనాథర్', 'ఓం' అనే పదాలతో పాటు 'ఆపరేషన్ మేలుహా' వివరణలో వచ్చే 'న్యూ ఇండియా' అనే పదాన్ని మ్యూట్ చేయాల్సిందిగా పేర్కొంది. సమాజంలో సున్నితమైన అంశాలకు సంబంధించి ఒక చిన్నారిని తగలబెడుతున్నట్లు ఉన్న విజువల్స్‌ను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో వేరే విజువల్స్ రీప్లేస్ చేయాలని బోర్డు వెల్లడించింది. అలాగే సినిమాలో 'షీలా రాణి' అనే పేరు ఎక్కడ వచ్చినా మార్చాలని, అంతర్జాతీయ అంశాలకు సంబంధించిన సద్దాం హుస్సేన్ ఉరితీత డైలాగ్‌ను కూడా మ్యూట్ లేదా రీప్లేస్ చేయాలని సూచించింది. వీటితో పాటు మరికొన్ని సన్నివేశాల్లో వచ్చే వివాదాస్పద పదాలను కూడా మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు ఆదేశాల జాబితాలో పేర్కొంది. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించగా, మమితా బైజు కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ మార్పులన్నింటినీ పూర్తి చేసుకుని జులై 24న 'జన నాయగన్' థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

## షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

## యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷–లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.



# క్రికెట్ మక్కాలో తొలిసారి మహిళల టెస్ట్..

### టాస్ గెలిచిన ఇంగ్లండ్.. భారత జట్టులో తెలుగమ్మాయి అరంగేట్రం

- లార్డ్స్‌లో తొలిసారిగా జరుగుతున్న చారిత్రక మహిళల టెస్టు- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టు
- భారత జట్టులో తెలుగమ్మాయి శ్రీ చరణి అరంగేట్రం- ఇంగ్లండ్ జట్టులో ఇద్దరు కొత్త ముఖాలు, టామీ బ్యూమాంట్‌కు చివరి మ్యాచ్- పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందన్న అంచనాలతో ఇంగ్లండ్ ఫీల్డింగ్ నిర్ణయం




క్రికెట్ మక్కాగా పిలిచే లండన్‌లోని చారిత్రక లార్డ్స్ మైదానంలో నేడు సరికొత్త అధ్యాయం లిఖితమైంది. భారత్, ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో మహిళల టెస్టు మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి కావడంతో ఈ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చారిత్రాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సివర్–బ్రంట్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుని, భారత జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఇక, ఈ మ్యాచ్ ద్వారా భారత జట్టులో స్పిన్నర్, తెలుగమ్మాయి శ్రీ చరణి టెస్టు అరంగేట్రం చేయడం విశేషం.టాస్ గెలిచిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సివర్–బ్రంట్ మాట్లాడుతూ.. "ప్రస్తుతం వికెట్ నుంచి బౌలర్లు ప్రయోజనం పొందగలరు. అందుకే బౌలింగ్ ఎంచుకున్నాం. ఇది మాకు చాలా ప్రత్యేకమైన సందర్భం. గతంలో అద్భుతమైన క్రీడాకారిణుల నుంచి వారసత్వాన్ని అందుకుని ఈ జట్టును ముందుకు తీసుకెళుతున్నాం" అని తెలిపింది. ఈ మ్యాచ్ ద్వారా ఆల్ రౌండర్ ఆలిస్ క్యాప్సే, ఆఫ్ స్పిన్నర్ మ్యాడీ విలియర్స్ అరంగేట్రం చేస్తున్నారని, ఓపెనర్ టామీ బ్యూమాంట్‌కు ఇదే చివరి అంతర్జాతీయ మ్యాచ్ అని ఆమె వెల్లడించింది.భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "బోర్డుపై పరుగులు నమోదు చేయడానికి ఇది మాకు గొప్ప అవకాశం. లార్డ్స్‌లో ఆడటం మాకు దక్కిన పెద్ద గౌరవం. మేమంతా చాలా ఉత్సాహంగా ఉన్నాం. ఇద్దరు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్ల కూర్పుతో బరిలోకి దిగుతున్నాం" అని వివరించింది. ఈ మ్యాచ్‌లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఎన్ శ్రీ చరణి టెస్టు అరంగేట్రం చేస్తుండగా, మోకాలి గాయం కారణంగా ప్రతీక రావల్ దూరమవ్వడంతో ఆమె స్థానంలో యాస్తికా భాటియా మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తుందని హర్మన్‌ప్రీత్ తెలిపింది.పిచ్ నివేదికను పరిశీలిస్తే.. పిచ్‌పై 7 మిల్లీమీటర్ల పచ్చిక ఉందని, ఇది ఆరంభంలో సీమర్లకు సహకరిస్తుందని కామెంటేటర్ సైమన్ డౌల్ విశ్లేషించాడు. పిచ్ కాస్త స్పాంజీగా అనిపిస్తోందని, బంతి నెమ్మదిగా జారుతుందని పేర్కొన్నాడు. గతంలో లెజెండరీ స్పిన్నర్ షేన్ వార్న్ చెప్పినట్లుగా, పిచ్‌పై సీమ్ కదలిక ఉంటే స్పిన్‌కు కూడా అనుకూలిస్తుందని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో బౌలర్లు కాస్త ఫుల్లర్ లెంగ్త్‌లో బంతులు వేయాల్సి ఉంటుందని డౌల్ సూచించాడు.

**తుది జట్ల వివరాలు:**

**భారత జట్టు:** స్మృతి మంధాన, షఫాలీ వర్మ, యాస్తికా భాటియా, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, సయాలీ సత్ఘరే, స్నేహ్ రాణా, ఎన్ శ్రీ చరణి, క్రాంతి గౌడ్.

**ఇంగ్లండ్ జట్టు:** టామీ బ్యూమాంట్, మయా బౌచియర్, హీథర్ నైట్, నాట్ సివర్–బ్రంట్ (కెప్టెన్), ఆలిస్ క్యాప్సే, అమీ జోన్స్ (వికెట్ కీపర్), మ్యాడీ విలియర్స్, సోఫీ ఎక్లెస్టోన్, ఇస్సీ వాంగ్, లారెన్ బెల్, లారెన్ ఫిలర్.




## సిక్సర్ల మోజు తగ్గించుకోవాలి..

## వైభవ్, అభిషేక్‌పై బీసీసీఐ ఫోకస్!

- ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో భారత్ పేలవ ప్రదర్శన
- అభిషేక్ శర్మ, వైభవ్ ఆటతీరుపై బీసీసీఐ ప్రత్యేక దృష్టి
- సిక్సర్లు బాదే ఉత్సాహం నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందని బీసీసీఐ ఆలోచన
- ఇన్నింగ్స్‌ను నిర్మించే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని సూచించే యోచన

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై బీసీసీఐ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరి దూకుడు బ్యాటింగ్, భారీ షాట్లపై ఆధారపడే ధోరణిని బోర్డు నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. "అభిషేక్, వైభవ్‌కు సిక్సర్లు బాదే సామర్థ్యం అద్భుతంగా ఉంది. కానీ ఆ ఉత్సాహాన్ని నియంత్రించుకోవడం కూడా నేర్చుకోవాలి" అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి వ్యాఖ్యానించినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి.

15 ఏళ్ల వయసులోనే భారత్ తరఫున అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఇంగ్లండ్ సిరీస్‌లో 14, 13, 15 పరుగులకే పరిమితమయ్యాడు. అయితే ఐపీఎల్–2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 పరుగులు, 72 సిక్సర్లతో అదరగొట్టిన అతడు ఆరెంజ్ క్యాప్‌తో పాటు పలు అవార్డులు కూడా గెలుచుకున్నాడు. మరోవైపు అభిషేక్ శర్మ మాత్రం ఇంగ్లండ్ సిరీస్‌లో 59, 43, 10, 16 పరుగులు చేసినా మ్యాచ్‌ను మలుపుతిప్పే ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. దీంతో యువ ఓపెనర్ల దూకుడుతో పాటు పరిస్థితులకు తగ్గట్టుగా ఇన్నింగ్స్‌ను నిర్మించుకునే నైపుణ్యాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
- వాటంబేడు సచివాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరణ
- రూ.5 లక్షలతో వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి నిధుల మంజూరు
- 'మన భూమి -- మన హక్కు' ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- వాటంబేడు గ్రామానికి త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ



**పెళ్లకూరు – సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని ఆమె తెలిపారు. శుక్రవారం తడ మండలంలోని వాటంబేడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ హాజరై గ్రామ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ఓర్పుగా విని సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్ష



నిర్వహించారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా వాటంబేడు గ్రామంలో వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన భూమి – – మన హక్కు' కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది రైతులు, పేద కుటుంబాలు తమ భూ సమస్యలకు పరిష్కారం పొందుతున్నారని వివరించారు.

సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. వాటంబేడు గ్రామ ప్రజలు చాలా కాలంగా కోరుతున్న బస్సు సౌకర్యం విషయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. గ్రామ ప్రజల వినతి మేరకు సంబంధిత అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు వెల్లడిస్తూ, త్వరలోనే వాటంబేడు గ్రామానికి బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం మహిళల ధర్నా

- గ్రద్దగుంట సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన
- మూడు నెలలుగా దాహంతో అల్లాడుతున్నా అధికారులకు పట్టదా?
- పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంపై మహిళల ఆగ్రహం

**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట గ్రామంలో ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని దుస్థితి గ్రద్దగుంటలో నెలకొంది. గత మూడు నెలలుగా తీవ్ర నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నా సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది కనీసం స్పందించకపోవడంపై మహిళలు భగ్గుమన్నారు. గుక్కెడు నీటి కోసం ఇంకెంతకాలం ఎదురుచూడాలంటూ శుక్రవారం గ్రద్దగుంట సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. రోజువారీ అవసరాలకు నీరు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు సైతం నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికార



యంత్రాంగం మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని మండిపడ్డారు. నీటి సమస్యపై పలుమార్లు పంచాయతీ సిబ్బందికి విన్నవించినా ఫలితం లేదని మహిళలు ఆరోపించారు. మూడు నెలలుగా ప్రజలు దాహంతో అల్లాడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే సచివాలయాలు ఎందుకు? పంచాయతీ సిబ్బంది బాధ్యత ఏమిటి? అంటూ నిలదీశారు. కనీసం తాగునీరు అందించాల్సిన అధికారులు ఇప్పుడు ఎందుకు కనిపించడం లేదని మహిళలు ప్రశ్నించారు. ప్రజలకు గుక్కెడు నీరు అందించలేని పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రద్దగుంటలో తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మహిళలు హెచ్చరించారు.

# ఏపీ మోడల్ స్కూల్‌లోని మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన తహశీల్దార్ రాజేంద్ర"

**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :** దొరవారిసత్రం మండల పరిధిలోని మావిళ్ళపాడు గ్రామం లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ని తహసీల్దార్ రాజేంద్ర శుక్రవారం ఆకస్మికంగా తనికిని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వివిధ రికార్డులను పరిశీలించారు, అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను విద్యా విధానాన్ని గురించి పరిశీలించారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు కూర్చుని భోజనం చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించి, వడ్డిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంట గదిలోని సామాగ్రి గురించి అడిగి తెలుసుకున్నారు.





తాసిల్దార్ విద్యార్థులతో కలిసి సహబంతి భోజనాన్ని చేయడం జరిగింది.





విద్యార్థులతో మాట్లాడి భోజనం, చదువు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ బృందంతో చర్చించారు. పాఠశాలలో అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలని అధికారులు, ఉపాధ్యాయులకు తహసీల్దార్ రాజేంద్ర సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో 100 ఎంబీబీఎస్ సీట్లకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్

- కడప, నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలలకు 75,25 చొప్పున అదనపు సీట్లు మంజూరు



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్య విస్తరణకు మరో కీలక ముందడుగు పడింది. 2026-27 విద్యా సంవత్సరానికి అదనంగా కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో 75, నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 25 ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) లెటర్ ఆఫ్ పర్మిషన్ (ఎల్ఓపీ) మంజూరు చేసింది. దీంతో రాష్ట్రానికి మొత్తం 100 అదనపు ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంసీ తాజా అనుమతితో కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 175 నుంచి 250కు పెరిగింది. నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ల సంఖ్య 175 నుంచి 200కు చేరుకుంది. ఈ పెంపుతో రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, అధ్యాపక సిబ్బంది నియామకం, ఎన్ఎంసీ ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల ఫలితంగానే ఈ అనుమతులు లభించాయని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్, ఐఏఎస్, తెలిపారు ఈ సందర్భంగా కడప, నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# చెట్ల పొదలు మాటున చెరువు కట్టలు

- కట్టపై సంచరించలేని రైతన్నలు...
- మరమ్మత్తు చేయని ఆయకట్టు అధ్యక్షులు



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** రైతుల ఆయువు పట్టుగా ఉన్న చెరువు కట్టలు అనిపించక చెట్ల పొదల మాటున చేరిపోయాయి. సాగునీటి నిల్వలు ఉన్న చెరువు కట్టలకు మరమ్మతులు చేయడం మరచిపోవడంతో, కట్టపై రైతులు సంచరించే పరిస్థితి లేక చెరువు కట్టలన్నీ అడవులను తలపిస్తున్నాయి.

నెలబల్లి, నెల్లూరు పల్లి, ఏకొల్లు పిడబ్ల్యుడి చెరువుల విస్తీర్ణంతోపాటు, నీటి సామర్థ్యం కూడా ఎక్కువే! రైతులు చెరువు కట్టపై నడవలేని పరిస్థితిలో అధ్వానంగా తయారయ్యాయి. ఎన్నో ఏళ్లుగా చెరువు కట్టల మరమ్మతుల పేరుతో లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులను బొకేస్తున్నారే కానీ వాటిని నాణ్యత కలిగిన గ్రావెల్ మట్టి తరలించి మరమ్మతులు చేయక తూ.. తూ మంత్రంగా అందుబాటులో ఉన్న మట్టిని చదును చేసి ప్రభుత్వ నిధులను స్వాహా చేస్తున్నారు. ఆయా గ్రామాల చెరువు కట్టలు కాలు మోపి సంచరించే పరిస్థితి లేదు. చెరువులో నీటిని, కాల్వలు ద్వారా విడుదల చేసుకోవడానికి కూడా రైతులు పోలేని పరిస్థితిలో ఉంది. పోటీపడి ఆయకట్టు పదవులు దక్కించుకుంటున్నారే కానీ చెరువులను రిపేర్లు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా ప్రజలు కట్టపై ప్రయాణించడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. కొందరు అనధికారికంగా కట్టపై ఉన్న చెట్లను అందరికీ ఆమె సొమ్ము చేసుకుంటున్నారు. నీరు చెట్టు నిధుల పేరుతో సప్లై ఛానల్ పనులను నామమాత్రంగా చేసి సరిపెట్టుకుంటున్నారు. కట్టపై ఉన్న కంపచెట్లను అందరికీ ముళ్ళ పొదలను పొలాల్లో వేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. చెరువు కట్టలు మరమ్మతులు చేసి రైతులు సంచరించే విధంగా కట్టపై చెట్లను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాలలో శనివారం 33/11కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు దొరవారిసత్రం పరిసర ప్రాంతాల్లో కరెంట్ లైన్లు మరమత్తు, కరెంటు లైన్ లకు కమ్ముకొని ఉన్న చెట్లను తొలగించడం ఇలాంటి మరమ్మత్తులు చేయడం వల్ల, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ దొరవారిసత్రం ఏఈ జగదీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన ప్రకటనలో కోరారు.

## వైసీపీ సీనియర్ నేత డాక్టర్ వి.పి. కుమార్ రెడ్డి కన్నుమూత

- అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- నేడు అంత్యక్రియలు నిర్వహించనున్న కుటుంబ సభ్యులు



**నాయుడుపేట– సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.పి. కుమార్ రెడ్డి శుక్రవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ కుమార్ రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన మృతి నాయుడుపేట ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. డాక్టర్ కుమార్ రెడ్డి పార్థివ దేహాన్ని శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని ఆయన స్వగృహానికి తరలించనున్నారు. ప్రజల సందర్శనార్థం కొంతసేపు ఉంచిన అనంతరం, శనివారం అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. డాక్టర్ వి.పి. కుమార్ రెడ్డి మృతికి వివిధ రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )